


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపు టి : 02, సంచిక : 232 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 01 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## ఇంద్రకీలాద్రిపై విరిగిపడిన కొండచరియలు

### నలుగురు మృతి

### మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం - సీఎం చంద్రబాబు



## గర్ల్స్ హాస్టల్‌లో ఎలాంటి పరికరాలు లభించలేదు

### సీఎం చంద్రబాబు

గుడివాడ (అఖండ భూమి)



## తెలంగాణకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ



తెలంగాణ(**అఖండ భూమి**)
తెలంగాణకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న 48 గంటల పాటు తెలంగాణలో 9 జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురువనున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ, నాగర్ కర్నూల్, వనపర్తి జోగులాంబ గద్వాల జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కాగా శనివారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు జిల్లాల్లోని ప్రజలు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయడంతో ప్రభుత్వం అప్రమత్తం అయింది. జిల్లా కలెక్టర్లు అధికారులను అప్రమత్తం చేశారు.

## వాయుగుండంగా తీవ్ర అల్పపీడనం

### కుండపోత వర్షాలతో స్థంభించిన జనజీవనం
### విజయవాడలో వాగులను తలపిస్తున్న రోడ్లు
### రాష్ట్రంలో భారీ వర్షాలు.. నీట మునిగిన పంట పోలాలు
### రాష్ట్రంలో భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి **(అఖండ భూమి)**
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర అల్పపీడనంగా మారింది. దీంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పాటు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. వాతావరణ శాఖ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వెల్లడించింది. ఇకపోతే తాజాగా వర్షాలపై స్పందించిన




## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి..

### మంత్రి నారా లోకేశ్ కీలక సూచనలు

అమరావతి **(అఖండ భూమి)**
బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్ లో ఇవ్వాళ ఉదయం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్ష బీభత్సంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో వరద నీరు రోడ్ల పైకి చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాగులు, కాలువలు పొంగి పొర్లుతున్నందున ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి, పలు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ క్రమంలోనే భారీ వర్షాలపై మంత్రి నారా లోకేశ్ ట్విట్టర్ వేదికగా ప్రజలకు కీలక సూచనలు చేశారు. అంతేగాక టీడీపి కార్యకర్తలు, నేతలకు కూడా మెసేజ్ ఇచ్చారు.



## జోరున వర్షం-ఆగని పంపిణీ..
## పండుగల పెన్షన్ల పంపిణీ..

అనకాపల్లి జిల్లా(**అఖండ భూమి**)
రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా టీడీపీ నేతలు, కార్యకర్తలు అధికారులతో కలిసి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. సెప్టెంబర్ మాసానికి సంబంధించిన పెన్షన్ ఒకటవ తేదీకి ముందే లబ్దిదారులకు అందజేయాలని



## హైడ్రా దూకుడు..

### బీజేపీ కార్పొరేటర్ షెడ్లు కూల్చివేత

హైదరాబాద్ **(అఖండ భూమి)**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) సంచలనంగా మారింది. జీహెచ్ఎంసీ పరిధిలో ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ స్థలాలను రక్షించేందుకు హైడ్రా చర్యలు తీసుకుంటుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ హైడ్రాను తీసుకురాగా నెల రోజుల వ్యవధిలోనే అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. చెరువులు,



## 'ఆ విషయంలో జగన్ బాటలోనే ప్రస్తుత సీఎం చంద్రబాబు'.

### వైఎస్ షర్మిల వ్యాఖ్యలు

అమరావతి **(అఖండ భూమి)**
ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం జగన్ ఆనాడు పెద్ద తప్పు చేస్తే..ఇప్పుడు అదే బాటలో ప్రస్తుత సీఎం చంద్రబాబు నడుస్తున్నారని షర్మిల అన్నారు. నేడు(శనివారం) వైఎస్ షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలకు, ఆసుపత్రులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేరు తొలగించడాన్ని కాంగ్రెస్ పార్టీ



## భారీ వర్షాల ఎఫెక్ట్.. సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన రద్దు

కర్నూలు(**అఖండ భూమి**)
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నేడు సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన రద్దైంది. ఓర్వకల్లో ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాల్సింది ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో చివరి నిమిషంలో సీఎం పర్యటన క్యాన్సిల్ అయింది. మరోవైపు భారీ కురుస్తున్న ప్రాంతాల్లో పెన్షన్ పంపిణీలో సచివాలయ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు మినహాయింపునిచ్చారు. వర్షాలు కురుస్తున్న

## మృతుల కుటుంబాలను ఆదుకుంటాం: పవన్

### విజయవాడలో కొండ చరియలు విరిగిపడ్డ ఘటనలో నలుగురు మృతి చెందడం బాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం

అమరావతి, **(అఖండ భూమి)**
విజయవాడలో కొండ చరియలు విరిగిపడ్డ ఘటనలో నలుగురు మృతి చెందడం బాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు శనివారం ఆయన ఓ ప్రకటనలో ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 'ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను కూటమి ప్రభుత్వం



# విరిగిపడిన కొండచరియలు

## మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం - సీఎం చంద్రబాబు

బెజవాడ

ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా శనివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రెండు రోజుల నుంచి ముసురు పట్టి కురుస్తున్న వర్షం కారణంగా ఇంద్రకీలాద్రి గుట్టపై కొండచరియలు విరిగిపడ్డాయి. గుట్టపై ఉన్న ప్రోటోకాల్ రూమ్ పై భారీ బండరాళ్లు విరిగిపడ్డాయి. కాగా ప్రమాద సమయంలో ఘాట్ రోడ్డులో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే ముందస్తుగానే ఘాట్ రోడ్డును అధికారులు మూసివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. అలాగే గుట్టకు మరో వైపు విరిగిపడిన కొండచరియలు తీవ్ర విషాదాన్ని నింపాయి. భారీ వర్షాలతో ఇళ్లపై కొండచరియలు విరిగి పడుతూనే ఉన్నాయి. ఈ ఘటనలో మృతుల సంఖ్య నాలుగుకు చేరుకుంది. అనంతరం సహాయక చర్యలు చేపడుతుండగా మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి.దీంతో అప్రమత్తమైన అధికారులు సమీపంలోని ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేస్తున్నారు. కాగా మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# గర్ల్స్ హాస్టల్‌లో ఎలాంటి పరికరాలు లభించలేదు

కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరులో ఇంజినీరింగ్ కాలేజ్ హస్టల్ వాష్ రూమ్‌లో హిడెన్ కెమెరాలు ఉన్నాయంటూ విద్యార్థులు ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. హాస్టల్ వాష్ రూమ్‌లో హిడెన్ కెమెరాలు ఉన్నాయనే విద్యార్థినుల ఆందోళన పై సమగ్ర విచారణ జరపాలని పోలీసులను, ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ఈక్రమంలో గుడ్లవల్లేరు కాలేజీ ఘటనపై సీఎం చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. సకాలంలో స్పందించి అధికారులను అప్రమత్తం చేశామని, హాస్టల్ మొత్తం తనిఖీ చేసినా ఇప్పటివరకు ఎలాంటి పరికరాలు దొరకలేదని చెప్పారు. అయినా దర్యాప్తు ఆపకుండా సమగ్ర విచారణ కొనసాగుతుందన్నారు. కొన్ని ప్రచారాల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టబోమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

# పండుగల పెన్షన్ల పంపిణీ..

కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మొత్తం 64,61,485 లబ్ధిదారులకు రూ. 2729.86 కోట్లను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఈ నేపథ్యంలో తెల్లవారుజాము నుంచే రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఆయా జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి లబ్దిదారుల ఇంటి తలుపు తట్టి పింఛన్లు అందజేశారు. నెల ప్రారంభానికి ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ జరుగుతుండటంతో రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

విజయనగరం జిల్లా జియ్యన్న వలసలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెల్లవారుజామునే వెళ్లి ఇంటింటికీ పెన్షన్ పంపిణీ చేశారు. అలాగే పెట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఉదయం 6 గంటలకే పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఇక అనకాపల్లి జిల్లాలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు సైతం లబ్దిదారులకు ఉదయాన్నే పెన్షన్లు పంపిణీ చేశారు. వర్షాభావం ఉన్న ప్రాంతాల్లో సైతం పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి ముంపు ప్రాంతంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నడుము లోతు నీళ్లలో వెళ్లి పింఛన్ అందజేశారు. అలాగే ఆయా చోట్ల ముంపు ప్రాంతాలను పరిశీలించి సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

వర్షాలపై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు భారీ వర్షాలున్న ప్రాంతాల్లో పెన్షన్ పంపిణీలో సచివాలయ ఉద్యోగులకు వెసులుబాటు కల్పించారు. ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులుంటే వచ్చే ఒకట్రెండు రోజుల్లో పెన్షన్ పంపిణీ పూర్తి చేయవచ్చుని, పెన్షన్ పంపిణీ విషయంలో సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తీసుకు రావద్దని, టార్గెట్ పెట్టవద్దని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాలు లేని ప్రాంతాల్లో యధావిధిగా పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ఇక ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో 70 శాతం మేర పెన్షన్ల పంపిణీ పూర్తియినట్లు తెలుస్తోంది. పెన్షన్ల పంపిణీలో టాప్-3లో శ్రీకాకుళం, తిరుపతి, విజయనగరం జిల్లాలు ఉండగా.. చివరి స్థానంలో అల్లూరి జిల్లా నిలిచింది.

## 'ఆ విషయంలో జగన్ బాటలోనే ప్రస్తుత సీఎం చంద్రబాబు'.వైఎస్ షర్మిల వ్యాఖ్యలు

తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఎన్టీఆర్, వైఎస్సార్ ఇద్దరూ కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లే అని చెప్పుకొచ్చారు. పాలనలో తమదైన ముద్ర వేసిన వాళ్లే అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇద్దరిని చూడాలి తప్పితే నీచ రాజకీయాలు ఆపాదించడం సమంజసం కాదన్నారు. వైఎస్సార్ అమలు చేసిన ప్రతి పథకం దేశానికే ఆదర్శమన్నారు. వైఎస్సార్ ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని.. తెలుగు వారి ఆస్తి అని చెప్పారు. వైసీపీ మీద ఉన్న కోపాన్ని వైఎస్సార్ మీద రుద్దడం సరికాదని వైఎస్ షర్మిల సూచించారు.

## మందుబాబులకు బ్యాడ్ న్యూస్..

# సెప్టెంబర్ 7 నుంచి వైన్స్ షాపులు బంద్




అమరావతి (అఖండ భూమి)

మందుబాబుకు మరో బ్యాడ్ న్యూస్ తగిలింది. ఈ మేరకు సెప్టెంబర్ 7 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైన్స్ షాపులు మూసివేయనున్నట్లు ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రకటించారు. తమకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వారంతా ఇటీవలే చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్ తమను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసిందని ఉద్యోగులు పేర్కొన్నారు. కానీ, మళ్లీ తమ ఉద్యోగాలు పోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ అమల్లోకి వస్తే రాష్ట్రంలోని 15 వేల మంది కాంట్రెక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రోడ్డున పడతారని ఉద్యోగులు సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. తమ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సెప్టెంబర్ 7 నుంచి మద్యం దుకాణాలు మూసివేయాలని ఉద్యోగులు పిలుపునిచ్చారు. కాగా, అక్టోబర్ నుంచి కొత్త మద్యం పాలసీ అందుబాటులోకి రానున్నట్లు ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# వాయుగుండంగా తీవ్ర అల్పపీడనం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు కీలక సూచనలు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

ఈ క్రమంలో రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఈ భారీ వర్షాల పై కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మంత్రి కొల్లు రవీంద్ర (శనివారం) టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీగా కురుస్తున్న వర్షాలపై ప్రజలు అప్రమత్తం చేయాలన్నారు. విజయవాడ, మంగళగిరి, గుంటురులో వానలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల రోడ్లపై నీరు చేసి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కుండపోత వర్షాలతో జనజీవనం సైతం స్థంభించిపోయింది. గుంటూరు, మంగళగిరి ఖాజా టోల్ ప్లాజా వద్ద భారీగా వరద నీరు చేరడంతో వాహనాలు వరద నీటిలో చిక్కుకొని పోయాయి. టోల్ ప్లాజా వద్ద నీరు సముద్రాన్ని తలపిస్తుంది. దీనిపై స్థానిక సీఐ మాట్లాడుతూ.. వాహనదారులు ఖాజా టోల్ వైపు రావొద్దని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని, జడివాన కారణంగా ప్రాణాలకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.

విజయవాడలో వాగులను తలపిస్తున్న రోడ్లు

అలాగే విజయవాడలో కురుస్తున్న వర్షాలకు పలు చోట్ల కాలనీలు నీట మునిగాయి. వన్ టౌన్ చెట్టు సెంటర్ లో వీధులపై నడుము లోతులో నీళ్లు నిలిచాయి. దీంతో ఇళ్లలో నుంచి బయటకి రాలేక జనం తీవ్ర అవస్థలు పడుతున్నారు. కుండపోత వర్షాలతో విజయవాడ రోడ్లు వాగుల్లా మారాయి. వన్ టౌన్ ఏరియాలో రైల్వే బ్రిడ్జి కింద రెండు బస్సులు, లారీ వరదలో చిక్కుకుపోయాయి. బస్సులోని వ్యక్తులు స్థానికుల సహాయంతో బయట పడ్డారు. అలాగే భారీ వర్షాల కారణంగా విజయవాడ దుర్గగుడి దర్శనాలు మూసివేశారు. వరదల వల్ల ఇంద్రకీలాద్రిపై కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో ఘాట్ రోడ్డుపై వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. అంతేగాక గుడి సమీపంలో కొండరాళ్లు విరిగి పడటంతో సమాచార కేంద్రం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మొగల్రాజపురం సున్నపుభట్టి సెంటర్ వద్ద కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఈ ప్రమాదంలో ఇప్పటికే నలుగురు మృతి చెందారు. సంఘటన స్థలం వద్ద పోలీసులు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

నీట మునిగిన పంట పోలాలు

భారీ వర్షాల దెబ్బకు గుంటూరు జిల్లా వణుకిపోతోంది. వరదల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. చాలా చోట్ల పంటపోలాలు నీట మునిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఏపీ వర్షాలపై వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. వరదలపై ఆయా శాఖల మంత్రులు వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. కలెక్టర్లు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ.. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పలు ఏరియాలు నీట మునగడంపై ఆరా తీస్తూ.. తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ వర్ష ప్రభావం తగ్గే వరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులంతా అందుబాటులోనే ఉన్నారని వారితో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

బంగాళఖాతంలో వాయుగుండం కాస్త అల్పపీడనంగా మారడంతో ఆంధ్రప్రదేశ్ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఏపీలోని మూడు

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి..

## మంత్రి నారా లోకేశ్ కీలక సూచనలు

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం, విపత్తు నిర్వహణ శాఖ అలెర్ట్ మెసేజ్‌లు గమనిస్తూ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు బయటకు రాకుండా ఉండటమే మంచిదని, కొండ చరియలు విరిగిపడే, ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికార యంత్రాంగం సూచించిన సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, టీడీపి నేతలు, కార్యకర్తలు సహాయక చర్యలకు తమ పూర్తి సహకారం అందించాలని సూచించారు. విపత్తుల కష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించాలని నారా లోకేశ్ ఎక్స్ లో రాసుకొచ్చారు.

# హైడ్రా దూకుడు..

## బీజేపీ కార్పొరేటర్ షెడ్లు కూల్చివేత

కుంటలను కబ్జా చేసిన నిర్మాణాలు చేపట్టింది ఎంతటి వారైన సరే వదిలిపెట్టకుండా బుల్డోజర్లతో నిర్మాణాలకు కూల్చి వేస్తుంది. ఈ క్రమంలో మైలార్‌దేవులపల్లి కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి(బీజేపీ) షెడ్లను శనివారం హైడ్రా అధికారులు కూల్చి వేశారు. కాగా నాలుగు సంవత్సరాల క్రితం ఈ షెడ్ లో నీరు వచ్చి చేరకుండా చెరువుకు గండి కొట్టారని ఆరోపణలు వచ్చాయి. అలాగే ఈ షెడ్ల వల్ల అప్పచెరువు దిగువ ప్రాంతం ముంపునకు గురవుతుందని అధికారులు తేల్చడంతో హైడ్రా కూల్చివేతలు జరిపింది.

## భారీ వర్షాల ఎఫెక్ట్.. సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటన రద్దు

నేపథ్యంలో మరో రెండు రోజుల్లో పెన్షన్ పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. ఇక వర్షాలు లేని ప్రాంతాల్లో యథావిధిగా పెన్షన్లు డిస్టిబ్యూషన్ కొనసాగుతోందని సీఎం తెలిపారు.

## మృతుల కుటుంబాలను ఆదుకుంటాం: పవన్

ఆదుకుంటుంది. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలందిస్తుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎనిమిది మంది మృతి చెందారని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. విపత్తు నిర్వహణ శాఖ వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు అందించే ఏర్పాటు చేసింది. అధికారులు లోతట్టు ప్రాంతాల వారిని తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో అధికారులకు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, శ్రేణులు సాయంగా ఉండాలి. ఆహారం, రక్షిత తాగునీరు, వైద్య సహాయం అందించడంలో తోడ్పాటు ఇవ్వాలి' అని కోరారు.

# వర్షంలో ఒకటో తేదీ ముందు రోజే పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణం

యర్రగొండపాలెం (అఖండ భూమి)
దేవరాజుగాట్టులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేసిన మంత్రివర్యులు బాలవీరాంజనేయ స్వామి , ఎరిక్షన్ బాబు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి చేసిన స్వామి , ఎరిక్షన్ బాబు పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామంలో ముందస్తు గా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రాష్ట్ర మంత్రివర్యులు డోలా బాలవీరాంజనేయ స్వామి , యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డోలా బాలవీరాంజనేయ స్వామి , ఎరిక్షన్ బాబు అధికారులతో కలిసి వర్షంలో సైతం ఇంటింటికి వెళ్లి






పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మార్కెట్ యార్డ్ చైర్మన్ గా చేకూరి.సుబ్బయ్య...?



యర్రగొండపాలెం (అఖండ భూమి)
మొగుళ్లపల్లి సర్పంచ్ గా గెలుపొందిన చేకూరి సుబ్బయ్య కే వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా పదవి ఇవ్వాలని పేరు దాదాపు గా ఖరారు అయ్యిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. చేకూరి సుబ్బయ్య జిల్లా, మరియు నియోజకవర్గ పరిధిలో మంచి నాయ కుడు గా గుర్తింపు కలిగిన వ్యక్తి. మొదటినుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా నాయకుడిగా చేకూరి మంచి గుర్తింపు పొంది ఉన్నారు. కార్యకర్తల నుండి నియోజకవర్గం ప్రస్తుతం చేకూరి సుబ్బయ్య నిలిచి ఉన్నారంటే ఆయన పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకో వచ్చు. గతంలో పలుమార్లు నామినేటెడ్ పదవుల పందారం జరిగిన కూడా తనకు పద వులు వద్దని పార్టీ అభ్యున్నతి తనకు ముఖ్యమ ని పదవులను సైతం త్రుణప్రాయంగా వదిలిన ఏకైక నాయకుడిగా చేకూరి అని చెప్పుకోవచ్చు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గా మండలం లో కార్యకర్తలు నాయకులను సైతం మెప్పించి ప్రజలకు అందుబాటులో ఉంటూ తెలుగుదేశం పార్టీ గెలుపుకై పని చేసిన వ్యక్తి. ప్రస్తుతం రాష్ట్రంలో తెదేపా అధికార పీఠం చేపట్టడంతో నామినేటెడ్ పోస్టుల పందారం జరుగుతుంది నియోజకవర్గం లో మొట్టమొదటిసారి గా మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా క్రింది స్థాయి నుండి వచ్చిన నాయకుడిగా పేరుగాంచి రైతుబిడ్డగా పలువురి కి సుపరిచితమై పార్టీలో నియోజకవర్గస్థాయిలో అందరికీ ఆదర్శవంతం గా నిలిచిన చేకూరి సుబ్బయ్యకి ఏఎంసీ చైర్మన్ పదవిని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు ఇవ్వాలని నియోజకవర్గ ప్రజానీకం కోరుతున్నారు. నేడు ప్రతిపక్ష పార్టీ అయినా

మొన్నటి వరకు త్రిపురాంతకం మండలం కు చెందిన వ్యక్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ చేసిన సరే త్రిపురాంతకం మండల వాసుల సైతం ఒడ్డుపా లెం, ముడివేముల, మేడపి, అన్న సముద్రం మిట్ట పాలెం త్రిపురాంతకం చెర్లోపల్లి ఎందూరువారి పాలెం తదితర గ్రామాల వారి సైతం మా మండలానికి చైర్మన్ పదవి లేకున్నా ఇక్కడ మాత్రం చేకూరి సుబ్బయ్యకి ఇవ్వాలని కోరుతున్నారు .స్వలాభం ఆశించకుండా పార్టీ కోసం పురాణాలను సైతం లెక్కచేయకుండా తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచిన చేకూరు సుబ్బయ్య స్వలాభం ఆశించకుండా ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుస్తూ పార్టీ అభ్యున్నతికి కృషిచేసిన చేకూరి కి ఆయన అభిమానులు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇవ్వాలని కోరుతున్నారు.
నియోజకవర్గ మొత్తం మీద మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా పలువురు పేర్లు ప్రస్తుతం వినపడుతున్న కూడా పేదల పక్షాన నిలచిన సుబ్బయ్యకే తమ మద్దతు అని ఆయనకు ఏఎంసీ చైర్మన్ పదవి అప్పగించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# గుడ్లు సరఫరా లో నాణ్యత లోపం.

## పాడేరు ఎంఎల్ఏ విశ్వేశ్వర రాజు.

జి.మాడుగుల, (అఖండ భూమి)
జి.మాడుగుల మండలం పినలోచాలి మార్గ మధ్యంలో అంగన్వాడీ కేంద్రాలకు, మధ్యాహ్న భోజన పథకం, ఆశ్రమ పాఠశాలలో సరఫరా చేస్తున్న గుడ్లు నాణ్యతను శనివారం పాడేరు ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వరరాజు. తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న గుడ్లు నాణ్యత లేకపోవడం,



పరిమాణం చిన్నదిగా ఉండటం తో గుడ్లు సరఫరాదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశ్రమ వసతి గృహాల్లో తరచూగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న మార్పు రావడం లేదన్నారు. నాణ్యత లేని కుళ్లిపోయిన గుడ్లను సరఫరా చేసి గిరిజన విద్యార్థుల ఆరోగ్యాన్ని హరిస్తున్నారని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఒకు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# కూటమి ప్రభుత్వము మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

## పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ గడ్డి ఈశ్వరి

కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)
రాష్ట్ర కూటమి ప్రభుత్వము మాటల ప్రభుత్వము కాదని చేతల ప్రభుత్వం అని పాడేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో భాగంగా మండలంలో మూలపేట, డౌనురు పంచాయతీలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్మని ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే పాత మూడు నెలలు డబ్బులుతో కలిసి 7వేల రూపాయలు ఇస్తానని అలాగే ప్రతి నెల 4000 రూపాయలు పింఛన్లు ఇస్తాను అని చెప్పిన కూటము ప్రభుత్వము ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఒక్కరోజులోనే పెన్షన్ పంపిణీ చేస్తున్నారని గిడ్డి ఈశ్వరిఅన్నారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాగా అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు వేల రూపాయలు పెన్షన్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వృద్ధులకు వికలాంగులకు మోసం చేసి పెంచుకుంటూ పోతానని చెప్పి వెయ్యి రూపాయలు పెన్షన్ డబ్బులు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని ఇలాంటి మోసగాడిని ప్రజలు ముందుగానే గ్రహించి ఇంటికి పంపించారని ఆమె విమర్శించారు.



ఏజెన్సీ ప్రాంతం కూటమి ప్రభుత్వం ఆయాయంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మేరీ రోజ్ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు మహిళా నాయకురాలు బోనంగి సత్యవతి గొర్రంగి రాజేశ్వరి పుష్పలత ఏలూరు రత్నం లోత సింహాచలం రీముల జగన్ దొండా ప్రసాద్ వారా కొండలరావు ఆఫ్ సింగ్ భీమరాజు తోకలదేవి మూలపేట గడప మాజీ సర్పంచులు సచివాలయ సిబ్బంది టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం కూలీల డబ్బులు చెల్లించండి మహాప్రభో

## కినపర్తి మాజీ సర్పంచ్ వీరముష్టి అబ్బాయి దొర



కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి)
ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలి డబ్బులు అందక కూలీలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని కినపర్తి మాజీ సర్పంచ్ వీర ముష్టి అబ్బాయి దొర తెలిపారు. మండలంలో కినపర్తి పంచాయతీ వలసపేట గ్రామానికి చెందిన కూలీలు ఉపాధి హామీ పథకంలో ఈ ఏడాది నాలుగో నెల వరకు పనులు చేశారనిఅయితే వాటికి సంబంధించిన డబ్బులు కూలీలకు అందకపోయినా వి ఆర్ పి వద్ద ఆన్లైన్లో తమ అందరికీ అకౌంట్లో డబ్బులు జమైనట్లు ఉందని గ్రామస్తులు తెలిపారు. దీంతో డబ్బులు అందక ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు ఈ విషయమై ఎన్ ఆర్ జి ఈ ఎస్ ఏపీవో రాజును అఖండ భూమి ప్రతినిధి ఫోన్లో వివరణ కోరగా మండలంలో ఈకేవైసీ చేయించుకొని లబ్ధిదారులకు కొంతమందికిడబ్బులు జమ కాలేదని ఈ కేవైసీ చేయించుకుంటే వారి అకౌంట్లో డబ్బులు చేసిన పనులను నిమిత్తం డబ్బులు జమవుతాయని ఆయన అన్నారు గ్రూపు మొత్తానికి డబ్బులు రానట్లయితే పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులకు డబ్బులు జమ అయ్యేటట్లు చూస్తామని ఏపీవో రాజు తెలిపారు

# యువత అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

## -అల్లూరి జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో ఎస్ఎస్సి జిడి పోస్టులకు శిక్షణ

## -వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు అనుమతి తప్పనిసరి- సీఐ సిహెచ్ వెంకటరావు

జి.మాడుగుల (అఖండ భూమి)
గిరిజన యువత అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక సీఐ సిహెచ్ వెంకటరావు అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎస్ ఎస్ సి జీడి పోస్టులకు శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన 18 నుండి 23 సంవత్సరాలు వయసు కలిగిన గిరిజన యువతి యువకులు అర్హులన్నారు. విశాఖపట్నం కేంద్రంగా శిక్షణను అందించడం జరుగుతుందన్నారు.శిక్షణ కాలములో ఉచిత రూము భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.

ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ యొక్క ఆధార్ కార్డు, ఎస్ ఎస్ సి మార్కు లిస్టు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో స్థానిక పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. యువత గంజాయి సారాయి మద్యం వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి ప్రభుత్వం కల్పిస్తున్న విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత ఎదగాలని అన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు అనుమతి తప్పనిసరి:

వినాయక చవితి సందర్భంగా మండలంలో గణేశ విగ్రహ మండపాలు నెలకొల్పడంలో ఉత్సవ కమిటీలు పోలీసు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గణేశ విగ్రహాల ప్రతిష్ట,మండపాలు ఏర్పాటు చేసేవారు కమిటీలుగా ఏర్పడి తమ వివరాలు సమర్పించి స్థానిక పోలీస్ స్టేషన్ లో అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు. డిజె సౌండ్ సిస్టం లు మందు గుండు సామాగ్రికి కూడా అనుమతులు ఉండాలన్నారు. నిమజ్జన సమయంలో కమిటీలు పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సులు ఏర్పాటు చేయరాదన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. అల్లర్లకు ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి.

## గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు.

ఆలమూరు (అఖండ భూమి)
వాతావరణం పూర్తిగా కలుషితంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆలమూరు మండలం గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు పిలుపునిచ్చారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం గుమ్మిలేరు గ్రామంలో వనం – మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిజన్ అందించే రావి, వేప, మారేడు, నేరేడు వంటి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.



# బెల్లంపల్లి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కలెక్టర్ కు వినతి



బెల్లంపల్లి (అఖండ భూమి)
శనివారం రోజున మంచిర్యాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ దీపక్ కుమార్ ను కలిసి,బెల్లంపల్లి నియోజకవర్గ %డ%పట్టణ పలు అభివృద్ధి సమస్యలపై చర్చించి నిధులు కేటాయించాలని కలెక్టర్ ను కోరిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి,ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్,కౌన్సిలర్లు పాల్గొన్నారు...

## ఓర్వకల్ మండలం ఓరకల్లు గ్రామం లో పిఎల్ వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి ఈ పంట నమోదు పరిశీలించారు.

ఓర్వకల్ రూరల్ **(అఖండ భూమి)**



ఈరోజు ఓర్వకల్ మండలం ఓరకల్లు గ్రామం లో శ్రీమతి పిఎల్ వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి కర్నూల్ వారు ఈ పంట నమోదు పరిశీలించారు ఖరీఫ్ లో వేసిన పంటల ఈ పంట నమోదు ఇప్పటివరకు 11433 ఎకరాల ను రైతు సేవ కేంద్రాల సిబ్బంది నమోదు చేశారు. తమ పంటలను సెప్టెంబర్ 15వ తేదీ లోపల ఈ పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. దానితోపాటు రైతులు ఈ కేవైసీ ని కూడా రైతు సేవ కేంద్ర సిబ్బంది దగ్గర చేయించుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలను కూడా ఈ పంటలో నమోదు చేయాలని తెలియజేశారు. శ్రీ చంద్రశేఖర్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రకృతి వ్యవసాయం, శ్రీ దస్తగిరి రెడ్డి ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు, శ్రీ బివిజి సుధాకర్ మండల వ్యవసాయ అధికారి, ఏ ఈ ఓ లు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. సుధాకర్ మండల వ్యవసాయ అధికారి ఓర్వకల్ మండలం కర్నూల్ జిల్లా.

## జోరుగా వర్షం కురుస్తున్న సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమం.....

శ్రీశైలం**(అఖండ భూమి)**





గారి ఆదేశాల మేరకు మన శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్న ఆదేశాల మేరు ఒకటో తారీకు ఆదివారం రావడంతో 31వ తారీకు వృద్ధులకు, వికలాంగులకు, పెన్షన్ పంపిణీ కార్యక్రమం శ్రీశైలంలో నిర్వహించిన టిడిపి, జనసేన, బిజెపి ఉదయం నుంచి ఒకటే వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా పింఛన్ పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న కూటమి శ్రేణులు... ఒక రోజు ముందే పంపిణీ చేయడంతో వర్షం వ్యక్తం చేస్తున్న పింఛనుదారులు..

## మద్దిలేటి స్వామికి 3లక్షల, 81 వేల, 411 రూపాయలు ఆదాయం.



బేతంచెర్ల **(అఖండ భూమి)**

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారాల వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నందు శనివారం వందలాది మంది భక్తులు స్వామి అమ్మవాళ్ళు దర్శించుకుని పునీతులయ్యారు. చివరి శ్రావణ శనివారం కావడంతో అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్లను గండు దీపాలు చెల్లించి మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాల ద్వారా, లడ్డు కౌంటర్, కేశఖండన, రూముల అద్దెల ద్వారా తదితర వాటి నుండి ఈ శనివారం స్వామివారి ఆదాయం మూడు లక్షల 81 వేల 411 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఉ ప కమిషనర్ ఎం రామాంజనేయులు తెలిపారు.

## పవన్కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొక్కల పంపిణీ.

అమలాపురం **(అఖండ భూమి)**



జనసేన పార్టీ అధినేత,ఏపీ ఉ ప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం జనసేన నాయ కులు,పలు సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దానిలో భాగం గా మొదటి రోజు 'క్లీన్ ఆంధ్ర - గ్రీన్ ఆంధ్ర' నినాదంతో శనివా రం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు ఆధ్వర్యంలో అమలాపురం పట్టణంలో మహిపాల్ వీధి వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా మొక్క లు పంపిణీ చేపట్టారు. ఈ కార్య క్రమానికి జనసేన పార్టీ కౌన్సిల ర్లు గండి దేవి హారిక,గొలకోటి విజయలక్ష్మి,తూ ర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చిక్కాల సతీష్, పార్టీ సీనియర్ నాయకులు ఆకుల బుజ్జి, పిండి రాజా, సూధాచిన్న,గండి స్వామి, అరలపల్లి దుర్గ,నేమ్ నానాజీ, కర్రి బాబు, బసవ కృష్ణ, నల్లా శ్రీను,జనసైనికులు వీర మహిళ లు అధికసంఖ్యలోపాల్గొన్నారు.

## డయేరియా రాకుండా ముందస్తు జాగ్రత్తలు"



ఎస్ రాయవరం **(అఖండ భూమి)**

మండలం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి కే బాలాజీ ఆదేశాల మేరకు గెడ్డపాలెం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ మెడికల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో గెడ్డపాలెం గ్రామంలో డయేరియా రాకుండ ముందస్తు జాగ్రత్తలు" ఆమె మాట్లాడుతూ క్యాంపెయిన్ క్యాంపు లో భాగంగా ప్రజలందరికీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ముందుగా గ్రామ సచివాలయం పరిధిలో ఉన్నటువంటి వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేస్తూ ఉండాలని చెప్పారు. అంతే కాకుండా వర్షాకాలంలో కంపల్సరిగా నెలకు రెండు సార్లు అయినా సరే ట్యాంకు క్లోరినేషన్ తప్పకుండా చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి ముందుగా డయేరియా రాకుండా ఉండాలంటే గ్రామంలో ఉన్నటువంటి రక్షిత మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలి, అలాగే నెలలో రెండు సార్లు అయినా సరే క్లోరినేషన్ చేస్తూ ఉండాలని చెప్పారు, వర్షాలు ఎక్కువగా పడటం వల్ల నీరు మరుగాచి చల్లార్చిన తర్వాత త్రాగాలని సూచించారు. హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య పర్యవేక్షకులు–షేక్ అమీర్ షాజిద్ మాట్లాడుతూ గ్రామంలోని తరచూ వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు ఆరోగ్య సిబ్బంది తనిఖీ చేస్తూ ఉండాలని అలాగే వర్షాలు పడేటప్పుడు ఎక్కడైనా పైప్లైన్లు లీకేజీలు ఉంటే కనుక సంబదిత సెక్రటరీ మరియు ఇంజనీర్ అసిస్టెంట్ కు తెలియపరచలని ఆయన అన్నారు ఆ ప్రాబ్లం అర్జెంటుగా క్లియర్ అయ్యేలాగా సంబంధిత అధికారి దృష్టికి తీసుకుని వెళ్లిలి అన్నారు

వైద్య ఆరోగ్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ప్రశాంతి,హెల్త్ సెక్రటరీ– అమ్మాజీ, 104 పైలెట్ ప్రసాదు, డిఈఓ–కృష్ణ%శీ%నాయుడు, ఆశ కార్యకర్తలు లక్ష్మమ్మ, కన్నమ్మ, గ్రామ పౌరులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## చెరువులను తలపిస్తున్న రోడ్లు....

### రోడ్లు వేసి మా ప్రాణాలకు రక్షణ కల్పించండి....





ఎస్ రాయవరం**(అఖండ భూమి)**

మండలంలో అడ్డరోడ్డు నుంచి నర్సీపట్నం వెళ్లే రహదారి చెరువు తలపిస్తున్నాయి. ఆ రోడ్డును ప్రయాణం చేసే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు గుంతల తప్పించబోయే వాహనాలు యాక్సిడెంట్లు గురవుతున్నాయి. మరియు రోజు ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు గత ప్రభుత్వం రోడ్డుల సక్రమంగా నిర్వహించలేదని పలుసార్లు పత్రికలో రాశారు. కానీ ఎన్డి ఏ ప్రభుత్వం వస్తే ముందుగా రోడ్లే వేస్తామని వాగ్దానాలు చేశారు. మాటలకే పరిమితమైన ఆర్%ఉ%బి రోడ్లు కనీసం ప్యాచి వరకు కూడా చేయని . దుస్థితి ప్రభుత్వాలు మారినా కానీ రోడ్లు బాగుపడలేదు. నాయకులకి ఎన్నికల టైం లో ఓట్లు కోసం ప్రజల దగ్గరికి వస్తారు కానీ ప్రజలు కు ప్రాణాపాయ స్థితిలో ఉ న్న రోడ్లను బాగు చేద్దాం అని ఆలోచన ఏ నాయకులకి రానందుకు మేము సిగ్గుపడుతున్నామంటూ ప్రజలు వారు బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా. పాలన చేసే పాలకులారా రోడ్డు వేయండి మా ప్రాణాలకు రక్షణ కల్పించండి.

## గొలుగొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన. పి. రామారావు నియామకం

గొలుగొండ **(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం గొలుగొండ ఎస్ఐ గా పి .రామారావు , శనివారం బాధ్యతలు స్వీకరించారు ఇటీవల రామారావు విశాఖ నుండి బదిలీపై వచ్చారు .ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లోని ఎటువంటి సమస్యలు గొడవలు. అసాంఘిక కార్యకలాపాలు లేకుండా చేస్తానని అలాగే గంజాయి , నాటు సారా వంటి మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ఎస్సై రామారావుకు. గొలుగొండ మండలమీడియా ప్రతినిధులు. ప్రముఖులు. శుభాకాంక్షలు తెలియజేశారు




## జోరు వానలోనూ ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ.

### పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.




ఆలమూరు**(అఖండ భూమి)**

జోరు వానలోనూ ఇంటి వద్దకే పెన్షన్లు అందిస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఉమ్మడి తూర్పుగోదావరి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగిత సుభాష్ అన్నారు. పినపళ్ళ గ్రామంలో నిన్న ఉదయం ఐదు గంటల నుంచి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ జోరు వానను సైతం లెక్కచేయకుండా ఆలమూరు మండల వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు కూటమి నాయకులు సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ నగదును అందజేశారు. వర్షంలో తడుస్తూ పెన్షన్ నగదును అందించిన సచివాలయ ఉద్యోగులను సర్పంచ్ సంగిత సుభాష్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. సెప్టెంబర్ 1 న ఆదివారం సెలవు కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యనమదల రాణి శ్రీనివాస్, పెద్దిరెడ్డి పట్టాభి రామన్న, వక్కపట్ల లక్ష్మణరావు, నామాల సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పింఛను పంపిణీ చేసిన హోమ్ మంత్రి....

పాయకరావుపేట **(అఖండ భూమి)**



మండలంలో ఈరోజు శనివారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ భాగంగా హోం మంత్రి పాల్గొన్నారు. ఒకటో తారీకు సెలవు దినం కావడం వలన ఒకరోజు ముందుగానే బృందావనం కాలనీలో దర్గాలమ్మ చెట్టు వద్ద దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ప్రతి పింఛన్దారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. వృద్ధులతో ఆమె ఆప్యాయంగా పలకరించి ప్రతి ఒక్కరిని పెన్షన్ సక్రమంగా అందుతుందా లేదా అని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ పాయకరావుపేట జనసేన ఇన్చార్జి గెడ్డం బుజ్జి మరియు కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అభినందన సభ......



ఎస్ రాయవరం **(అఖండ భూమి)**

ఎస్ రాయవరం మండల విద్యాశాఖ అధికారిగా 39 సంవత్సరాలుగా పని చేసిన ఎస్. ఎ.ఎన్.ఎస్.ఎన్. ఏ. మూర్తి సేవలు మరవలేమనీ వక్తలు తెలిపారు. ఉపాధ్యాయుడిగా ప్రధానోపాధ్యాయులుగా. మండల విద్యాశాఖ అధికారిగా ఆయన సేవలు కొనసాగాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర హోం మంత్రి అనిత ఫోన్ ద్వారా తన గురువైన మూర్తి మాస్టారికి అభినందనలు తెలిపారు. ముఖ్యఅతిథులు గా డీఈవో వెంకట లక్ష్మమ్మ, డిప్యూటీ డిఇఓ అప్పారావు హాజరయ్యారు. మరియు వివిధ మండలాల నుంచి ఎంఈఓ లు ఉపాధ్యాయులు సభకు వచ్చి హాజరయ్యారు. పలువురు ఉపాధ్యాయుల ఆయనకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన్ని సన్మానించడం జరిగింది.

## శ్రీశైలం గ్రామంలో సామాజిక పెన్షన్ పంపిణీ

### ఒకరోజు ముందే పంపిణీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్న పింఛన్ దారులు....

శ్రీశైలం**(అఖండ భూమి)**



శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి గారి ఆదేశాల మేరకు శ్రీశైలం గ్రామములో వర్షం కురుస్తున్న కూడ ఇంటింటికి వెళ్లి సామజిక పెన్షన్స్ పంపిణి చేయుడం జరిగింది. రేపు ఒకటవ తేదీ సెలవు కారణంగా ఒక రోజు ముందే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస రెడ్డి, యూనిట్ ఇంచార్జి రమణ, ఐటీడీపి రాజు,బూత్ కన్వీనర్లు, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలుపాల్గొనడం జరిగింది.

# దోమల నివారణకు మురుగునీటిలో వదిలిన గంబూసియా చేపలు



గొలుగొండ అనకాపల్లి జిల్లా **(అఖండ భూమి)**

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లో గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా చెరువులు గుంతలు నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో గంబూసీయా చేప పిల్లలను విడుదల చేశారు ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ దోమల ద్వారా విడుదల అయ్యే లార్వాను ఈ చేప పిల్లలు అధికంగా తింటాయని తద్వారా దోమలు వృద్ధి చెందకుండా అరికట్టవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రఘురాం సూపర్వైజర్ నాయుడు ఎం ఎల్ హెచ్ పి సాయి మమణి ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# ప్రమాద స్థాయికి తాండవ రిజర్వాయర్, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -ఉప కార్యనిర్వాహక ఇంజనీరు అనురాధ

నాతవరం **(అఖండ భూమి)**



నాతవరం మండలం తాండవ జలాశయ పరిధి లోని తాండవ నది ప్రవహించే ప్రాంతములోని ప్రజలకు , రైతులకు తాండవ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, అనురాధ ముందస్తు హెచ్చరిక జారీ చేశారు.తాండవ జలాశయ%శీ% నుండి నీటి విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.తాండవ జలాశయ నీటి మట్టము గణనీయముగా పెరిగి ప్రమాద స్థాయికు చేరువవుచున్నదని కావున జలాశయ స్పిల్ వే గేట్లు ఎత్తి నీటిని క్రిందకి విడుదల చేసే అవకాశము వుందని నదీ పరీవాహకప్రాంతంలోని ప్రజలు నదిలోనికి గాని , దాని అంచులకు గాని వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని అంతేకాకుండా పశుపక్షాదులను కూడా నదిలోనికి తీసుకొని వెళ్ళి కూడదని అనురాధ తెలిపారు. ప్రస్తుత నీటి మట్టం 377.80 అడుగులు ఉందని నీటి మట్టం 378.50 అడుగులు చేరుకోగానే స్పిల్ వే గేట్లు ఎత్తి నీటిని క్రిందకి విడిచి పెడతామని ఉప కార్యనిర్వాహక ఇంజనీరు అనురాధ తెలిపారు.

# మట్టి వినాయకులే ముద్దు.. ప్లాస్టర్ ఆఫ్ ప్యారితో ప్రకృతికి తేవద్దు ముప్పు

## కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

గణపతి
హితం చేయుట
దైవత్వం
ఏ ప్రాణికి హాని చేయకుండుట
ఆధ్యాత్మిక సోపానం
పంచభూతాలు నీవు సృష్టించలే
జననం నుంచి ప్రతి గమనం
పుట్టుక నుండి పాడే వరకు
పంచభూతలపై ఆధారపడుతావు
రంగుల రసాయనాల
మిశ్రమాల తో తాగు నీరు
ప్రాణ దారం అయిన చెరువు
చేస్తున్నావు కలుషితం
జలం పై ఆధారపడ్డ జీవులు
అస్తిత్వా0 లేకుండా చేస్తున్నావు
మన దేహం అశాశ్వతమైన ది
9 రోజుల్లో నిమజ్జనం చేసే
గణపతి కి మనసులో
ప్రతిష్ఠించు
సర్వేజనో సుఖినోభావంతు
ఓం శాంతి:ఓం శాంతిః అనే
మాటకు దూరం
ఎత్తులు కాదు హృదయపూర్వక నివేదన ప్రమాణం
అచెంచాల మైన భక్తికి
నిచ్చమైన హృదయం తో
ప్రార్థనలు అవశ్యం
గణపతి ఒక ప్రకృతి
పుట్టిన వాడు గిట్టక
తప్పదుజి
పూజలోను ఉపయోగించే
21 ఆకులు ఈ పూడిమి
ఇచ్చింది
ఎలుక ను కూడా ప్రేమించు
తల్లిదంద్రుల అభిమానాన్ని
చూరగొన్న వినాయకుని
తత్వమే దైవత్వం
భూతల్లి శోకం అవ్వడం
జల తల్లి దుఃఖం అవ్వడం
న్యాయమాజి
శాస్త్రియత ఇమిడి ఉన్న
మట్టి తో ప్రతిమలు చేద్దాం
పంచభూతాలు పవిత్రతను
చేతుల్లో చూపుదాం
లోతైన మనుసు తో అలిచించు
ప్రతి వ్యక్తిలో పరమాత్మ ఉన్నప్పుడు
ఆ పరమాత్మ కు ఉపాయోగపడే పంచభూతాలు
ఉత్సవాల పేరుతో అపరిశుభ్రం
చేస్తే పూజ పరమార్ధం
నిరార్ధకం
అందుకే పర్యావరణం
ప్రకృతి దైవత్వం దాగి
ఉంది
అందుకే మట్టి
వినాయకుడు
చింత వద్దు భక్తి తో
ముక్తి ముద్దు
ఓం గం గణపతేయ
నమః

# భారి వర్ష సూచన నేపథ్యంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలి



## కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు- అధికారులందరు కార్య స్థానాల్లో ఉండాలి- డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలి...- జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, **(అఖండ భూమి)**

వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం విసి కాన్ఫరెన్స్ హాల్లో నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా తో కలిసి కలెక్టర్ వేబేక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకి ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు పనిచేసే చోట కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని అన్నారు. డివిజన్, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని అత్యవసర సేవలకు స్పందించి ప్రజలకు సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వర్షాలు, వరదలు సంభవించినప్పుడు
లో లెవల్ కల్వర్టులు, నీరు చేరిన రహదారులు దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని లో లెవల్ బ్రిడ్జిలు కల్వవర్ట్, కాజ్వేల నివేదికను అందజేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. ప్రజలు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. పశువులను మేతకు బయటకు వదల కుండా ఇంటిపట్టునే ఉంచాలని, వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వ్యవసాయ పనులకు వెళ్ళొద్దని అన్నారు. వైద్యశాఖ సిబ్బంది తమ పరిధిలోని వారం రోజులలోగా ప్రసవాలకు సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు విద్యుత్ శాఖ సిబ్బంది కరెంటు స్తంభాలు వేలాడుతున్న విద్యుత్తు లైన్ల పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులు కూడా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు

జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు.
రాబోయే రెండు, మూడు రోజులు చాలా కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ప్రజలను అప్రమత్తం చేసి ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. మండల,మున్సిపాలిటిలలో శిధిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి ప్రజలు నివాసం ఉండకుండా తరలింపు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా అంటూ ఎప్పటికప్పుడు తనకు నివేదికలు అందించాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లా, డివిజన్ స్థాయిలో అత్యవసర సమయాలలో వినియోగించుకునే విధంగా అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉంచాలని అన్నారు.
జిల్లా స్థాయిలో 24 గంటలు పనిచేయు విధముగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఏదేని అత్యవసర సేవలకు 6281492368 కంట్రోల్ రూము నంబర్ కు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది అన్ని కాజ్వేల్ దగ్గర బ్రిడ్జిలు వద్ద ట్యాంకుల వద్ద యువత సెల్ఫీల కొరకు ఉత్సాహం చూపుతారని అలాగే ప్రవాహం జరిగేటప్పుడు వాహనదారులు దాటడానికి ప్రయత్నిస్తారని అటువంటి చోట పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని కలెక్టర్ కోరారు.
వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో అప్పారావు, డీ ఎఫ్ ఓ నతీష్ కువమార్, ఆర్డీవోలు సూర్యనారాయణ ,శ్రీనివాసులు, డిఈఓ అశోక్, సిపిఓ నాయక్, డిటిడిఓ శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, డి సి ఓ పద్మ, డిఎంహెచ్వో కోటచలం, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# తీరనున్న ఆటో ప్రయాణికుల ఇబ్బందులు



(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**

నర్సీపట్నంలో ఎట్టకేలకు ఆటో ప్రయాణికుల సౌకర్యార్థం ప్రజలు పడుతున్న ఇబ్బందులు సమస్యలు తీరేటట్లే కనిపిస్తున్నాయి. నర్సీపట్నంలో ఇప్పటివరకు ఆర్టీసీ కాంప్లెక్స్ నందు ఆటో స్టాండ్ అనేది లేనందున ప్రజలంతా అనేక ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు. ఈ క్రమంలో దూర ప్రయాణాలు చేసి వచ్చేవారిలాంటివారు తమ ఇళ్లకు చేరే విషయంగా సకాలంలో ఆటో దొరక్క పడుతున్న పాట్లు అన్ని ఇన్ని కావు. ఇందుకు కారణం కాంప్లెక్స్ నందు సరైన ఆటో స్టాండ్ లేకపోవడమేనని ప్రయాణికులే కాదు నర్సీపట్నం స్థానిక ప్రజల సైతం అభిప్రాయంగా చెబుతున్నారు. ప్రయాణాలు చేసేవారిగా వచ్చి కాంప్లెక్స్ నందు ఆటోలు కోసం పడిగాడ్లు పడాల్సి వస్తుందంటున్నారు. మామూలుగా అయితే డిగ్రీ కాలేజ్ నుండి కాంప్లెక్స్ వరకు 10 రూపాయలు తో ప్రయాణం చేయాల్సి ఉన్నప్పటికీ కానీ కాంప్లెక్స్ నుండి ప్రయాణాలు చేసే పరంగా మాత్రం 50 నుండి వంద రూపాయలు వరకు ఆటో కట్టించుకుని ఆటో ప్రయాణాలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇందులో వయసు పైబడిన వృద్ధులు వంటి వారైతే సమస్యలు వరుణ్ణాతీతమని చెబుతున్నారు. అయితే ఇక్కడ ఉన్న ఇలాంటి సమస్య పరిస్థితుల్లో నర్సీపట్నం ఆటో డ్రైవర్లు ఆర్టీసీ కాంప్లెక్స్ నందు ఆటో స్టాండ్ ఏర్పాటు కొరకై సంబంధిత అధికారులకు తమ సమస్యను గూర్చి విన్నపించుకోవాలనుకుంటున్నారు అని తెలియపరచడం జరిగింది. అయితే ఈ విషయమై స్థానిక ప్రజలంతా సైతం ఇక తమ ఆటో ప్రయాణాల కష్టాలు తీరబోతున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి

బాపట్ల క్రైమ్ బ్యూరో **(అఖండ భూమి)**



రాష్ట్రములో ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తెలిపారు
ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏదయినా అత్యవసరపరిస్థితిలో మాత్రమే బయటకు రావాలని చెట్లక్రింద నిలబడవద్దు అని విద్యుత్ స్తంభాలను తాకరాదు వైర్లకు దూరంగా ఉండండి అని ఈ పరిస్థితిలో నిత్యావసర సరుకులు రెండురోజులకు సరిపడా ఉంచుకోవాలనిపిల్లలను బయటకు రానివ్వద్దు అని ఎలాంటి నష్టం జరుగకుండా మనమే జాగ్రత్తగా ఉండాలి అని ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ పరిశీలిస్తున్నారు అని విద్యుత్ అధికారులు సిబ్బంది వారి కృషిని అభినందిస్తూ విద్యుత్ సరఫరా నిరంతరం ఉండులాగా చూడాలని కోరారు

# ఎన్టీఆర్ సామజిక పింఛన్ల పంపిణి

## ఒక రోజు ముందుగానే పింఛన్ల పండుగ - డాక్టర్ గ్లోరి యానెట్

పిట్టలవాని పాలెం **(అఖండ భూమి)**



రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో బాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయానికి శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశానుసారం పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామంలో డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు సచివాలయ సిబ్బందితో కలసి పింఛను మొత్తాన్ని అర్హులకు ఇంటింటికి వెళ్లి శనివారం అందజేశారు
ఈ సందర్భంగా మాట్లాడుతూ విధినిర్వహణలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సచివాలయం సిబ్బంది అందించడం జరిగిందన్నారు పింఛన్ దారులు హర్షం వ్యక్తం చేశారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నందు మొక్కలు నాటిన.. వన మహోత్సవ కార్యక్రమం

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**

నర్సీపట్నంలో స్థానికంగా బీసీ కాలనీలో ఎంపీపీ ఎస్ పాఠశాల నందు మొక్కలు నాటిన కార్యక్రమం స్కూల్ హెడ్మాస్టర్ రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మామిడి, వేప, కొబ్బరి, నేరేడు, తెల్ల నందివర్ధనం వంటి మొక్కలను నాటడం కార్యక్రమంలో చేశామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు అంతా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పర్యావరణానికి మేలు చేస్తాయని నేరేడు వంటి మొక్కలు పర్యావరణ పరిరక్షణ ఇచ్చేవని తెలియజేయడం జరిగింది. కావున విద్యార్థులనే కాక పెద్దలు వంటి వారి సైతం మొక్కలు నాటడం వంటివి చేయాలనట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు బి శ్రీను, భాస్కర్, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు అని తెలియజేయడం జరిగింది.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

గొలుగొండ అనకాపల్లి జిల్లా **(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఎర్రవరం సమీపము వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని కారు ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో జోగంపేట గ్రామానికి చెందిన బొత్స శ్రీరామ్మూర్తి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి శ్రీరామ్మూర్తి కూరగాయలు తీసుకుని నర్సీపట్నం మార్కెట్ కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది వెంటనే స్థానికులు స్పందించి గాయపడ్డ వ్యక్తిని నర్సీపట్నం

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల శ్రీనివాస్....




శంఖవరం**(అఖండ భూమి)**
రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని జ్యోతుల శ్రీనివాస్ పరామర్శించారు, శంఖవరం మండలం గల కత్తిపూడి నుండి నెల్లిపూడి వెళ్ళేరోడ్డులో 29వ తేదీ రాత్రి జరిగిన బైకు,లారీప్రమాదంలో కత్తిపూడి కి చెందిన మచ్చ ఈశ్వర్ అనే యువకుడు ట16 సంవత్సరాలుఊ అకాలంగా మరణించాడు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సాయిప్రియ ట్రేడర్స్ అధినేత జ్యోతుల శ్రీనివాసు ప్రమాదంలో మరణించిన మచ్చ ఈశ్వర్ ఇంటికి వెళ్ళి తండ్రి మచ్చ గంగరాజును,తాతా మచ్చ నాగేశ్వరరావును కలిసి అతి చిన్న వయస్సులో ప్రమాదవశాత్తు ఈశ్వర్ మరణించడం చాలా దురదృష్టమని మృతిని పట్ల ప్రగాడసానుభూతిని తెలియజేస్తూ కుటుంబసభ్యులను శ్రీనివాసు పరామర్శ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## పిట్టల వాని పాలెం మండలంలో

### లోతట్టు ప్రాంతాలు జలమయం



బాపట్ల క్రైమ్ బ్యూరో **(అఖండ భూమి)**
పిట్లవానిపాలెం మండలం గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాలు పంట పొలాల సైతం జలమయం అయ్యాయి ఖాజీపాలెం గ్రామపంచాయతీ మండే వారి పాలెం శివారు ఎస్టీ కాలనీ ని ఈరోజు ఆర్డీవో రవీంద్ర ఎంపీడీవో శేషమాంబ డీఎస్పీ ఎమ్మార్వో స్థానిక గ్రామ సర్పంచ్ కుంతం అనుష ప్రసన్నరాజు కలిసి సందర్శించారు లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలకు జాగ్రత్తలు తగు సూచనలు సలహాలు తెలియజేశారు అవసరమైన మేరకు రెవిన్యూ డిపార్ట్మెంట్ వారి సహకారంతో శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# కొయ్యూరు లో 85.87 శాతం పెన్షన్లు పంపిణీ

## ఎంపీడీవో మేరీ రోజ్

కొయ్యూరు**(అఖండ భూమి)**
కొయ్యూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 85.87 శాతం పంపిణీ చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి మేరీ రోజ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే ఫంక్షన్ లో పంపిణీ చేయాలని ఆదేశాలు జాతి చేయడంతో వాటిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ముఖ్యంగా శనివారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న తుఫాను కారణంగా అతి భారీ వర్షాలు కుడుస్తున్న నేపథ్యంలో మారుమూల గ్రామాలకు సకాలంలో సిబ్బంది వెళ్లలేక పోయారని తెలిపారు. మిగిలిన పెన్షన్లు రెండవ తేదీ న పూర్తి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీడీవో మేరీ రోజ్ తెలియజేశారు.

## ఆసుపత్రిలో వ్యర్థాలను తొలగించండి..

(అనకాపల్లి జిల్లా), **(అఖండ భూమి)**




అసలే వర్షాలు కురుస్తున్న కాలం.. దీనికి తోడు చిన్న చిన్న వాటికి రోగాల బారిన పడటం. ఇలాంటి పరిస్థితుల్లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రికి సంబంధించి వాడేసిన వాటి వ్యర్థాలను నిల్వ ఉంచు గదిలో నెలల తరబడి పేరుకుపోయిన వ్యర్థాల చెడు వాసన కారణంగా వాటి నుండి వచ్చు చెడు వాసన భరించలేక ఆసుపత్రికి వచ్చేవారు అనే కాకుండా ఇక్కడ ఆసుపత్రి చుట్టుపక్కల గల ఇళ్ల ల వారు సైతం పలు అభ్యంతరకాలు వ్యక్తం చేయడమే కాక వాటి నుండి వచ్చే చెడు వాసన కారణంగా ఎలాంటి రోగాల బారిన పడాల్సి వస్తుందేవోనని తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మామూలుగా అయితే ఎలాంటి రోగానికైనా ఆసుపత్రికి రావలసి ఉంటుంది. కానీ ఆసుపత్రిలోనే ఈ వ్యర్థాల చెడు వాసన సమస్య కనిపిస్తుండటంతో మరింత భయం చెందుతున్నారు. అయితే ఈ సమస్యను నిర్మూలించాల్సిన ఆసుపత్రి వైద్య సిబ్బంది అసలైన పట్టించుకోకపోవడం పట్ల ఆసుపత్రికి వచ్చే రోగులనే కాక స్థానిక ప్రజల సైతం ఆసుపత్రి తీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తూ ప్రజలు బాగోదులు పట్టవా అని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక్కడ నెలకొన్న ఈ దుర్గంధం సమస్య విషయమై చుట్టుపక్కల ఇళ్ల వారు సైతం వ్యర్థాలను దాచిపెట్టు గది నుండి వస్తున్న చెడు వాసనను భరించలేకుండా ఉంటున్నామని కావున వీటిని తొలగించు బాధ్యత వీటిని ఎప్పటికప్పుడు తొలగించేటట్లు చర్యలు కూడా తీసుకోవాలని అలాగైతే ప్రజలంతా ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని చెబుతున్నారు. ఆసుపత్రికి వచ్చే వారు సైతం ఇప్పటికైనా వ్యర్థాలను తొలగించి ప్రజలను రోగాల బారిన పడకుండా చూడాలని ఆసుపత్రి వైద్యులకు సంబంధిత అధికారులకు మొరపెట్టుకుంటున్నామన్నట్లుగా తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

## యానం కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలు సెమీ ఫైనల్స్ కాదు ఎమ్మెల్యే గొల్లపల్లి.

యానం**(అఖండ భూమి)**



యానం కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు సెమీ-ఫైనల్స్ కాదు ఎమ్మెల్యే గొల్లపల్లి.
ఈమధ్య మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు తనకు ఇష్టం వచ్చినట్టు వ్యవరిస్తున్న తీరుపై తీవ్ర ఆరోపణలు చేసిన గొల్లపల్లి. కో-ఆపరేటివ్ ఎన్నికల్లో తాను ఏదో విజయ కేతనం ఎగరవేశానని ఇది మనకు సెమీ ఫైనల్స్ అని చెప్పడం దాన్ని మల్లాడి-భజన చేసే కొన్నిపేపర్లలో వాళ్ళకి నచ్చినట్టు వ్రాయడం వంటివి చేస్తున్నారని గొల్లపల్లి 2021 ఎలక్షన్ లో విజయం సాధించిన తరవాత మల్లాడికి ఎలాంటి పదవి లేకపోతే అందులో ఒక పదిమంది మల్లాడి మనుషులను పిలిపించుకొని నేనే మొత్తం-అంతానేనే- ప్రెసిడెంట్ అది-ఇది చెప్పుకునే మల్లాడి నాకు చెప్తున్నావా మల్లాడి అని ధ్వజమెత్తిన గొల్లపల్లి.నీలాగ నాకు పదవి ఆకాంక్ష లేదని ఏదో-ఎమ్మెల్యే ఏదో- ఓటమి భయపడి పోటీ చేయలేదని వాగుతున్నావు మల్లాడి, కేవలం ఈ సొసైటీ ఎన్నికలు మల్లాడి జేబు నింపుకోవడానికి తప్ప యానం ప్రజలకి ఏ-విధమైన ఉపయోగం లేదని,గత ఎన్నికలలో కూడా మల్లాడికి అన్ని అదే సొసైటీ నుండి కార్యకలపాలు చేసిన ఘనత నీది కాదా?? పైగా యానాం ప్రజలకోసం ఏదో సాధించినట్టు చెప్తున్నావు మల్లాడి నీకేమైనా చిత్తశుద్ధి ఉంటే అందులో జరిగిన అవినీతి పై ప్రజలకి వివరణ ఇచ్చి సంస్థని అప్పుల భారం నుండి బయటికి తెచ్చే ప్రయత్నం చేసి అప్పుడు చెప్పు అంతేకాని ఎన్నికల విజయం మనకి సెమీ ఫైనల్ తరావత ఫైనల్ అని అంటున్నావు ఇకపై నీకు ఇష్టం వచ్చినట్టు వ్యవహారం సాగితే నేను చూపిస్తా మల్లాడికి ఫైనల్స్ అంటే ఏమిటో అని మాజీ ఎమ్మెల్యే మల్లాడి కి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ సవాల్ విసిరారు.

## ఒక రోజు ముందుగానే పింఛన్ల పండుగ..... పింఛన్ దారులు ముఖంలో ఆనందోత్సవం.....

శంఖవరం
**(అఖండ భూమి)**



రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో బాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయానికి ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ రాజా, ఆదేశానుసారం మండల కేంద్రమైన శంకవరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్, మరియు సచివాలయ సిబ్బందితో కలసి పింఛను మొత్తాన్ని అర్హులకు ఇంటింటికి వెళ్లి శనివారం అందజేశారు, ఒక్కరోజు ముందు పింఛన్ తీసుకున్న అవ్వ తాతలకు మొహంలో ఆనందోత్సవాలు వలుపడ్డాయి
ఈ సందర్భంగా పర్వత్ సురేష్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్న సంక్షేమ పథకాలు పేదలకు చేరాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ప్రజా సంక్షేమం కోసం ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా భారతదర్శకంగా అమలు చేయడమే చంద్రన్న ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు,కుల మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు, విధినిర్వహణలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సచివాలయం సిబ్బంది అందించడం జరిగిందన్నారు పింఛన్ దారులు హర్షం వ్యక్తం చేశారు
ఈ కార్యక్రమంలో ,బొర్రా వాసు, చింతనీడి కుమార్,పడాల బుజ్జి,, రోతుశ్రీను, చెవలనూకరాజు, బుర్ర వరప్రసాద్, ముత్తం శ్రీను, దాసరి బుజ్జి, మరోతు తాతాజీ, పార్టి నాయకులుకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సక్కమ్మ కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీమంత్రి

సూర్యపేట **(అఖండ భూమి)**



సూర్యపేట మండల పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చింతలచెర్వు సక్కమ్మ కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి.

## యోగేశ్వర్ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు..

-భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని నిర్వహించడం కోసం ఉత్సవ కమిటీ

-కమిటీ భవనం మొదటి అంతస్తు నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు నిధులు అడుగుతాం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)**




ఆర్మూర్ పట్టణం 25వ. వార్డు యోగేశ్వర కాలనీలోని శ్రీ దాసాంజనేయ. శివ అన్నపూర్ణ ఆలయ కమిటీ భవనంలో కాలనీ కమిటీ వారు గత 20 సంవత్సరాలనుండి వినాయకున్ని ప్రతిష్టించి ఎంతో భక్తి శ్రద్ధలతో. అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మరింత భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి ఉత్సాహంగా పనిచేసే విలాస్. లక్ష్మీనారాయణ. ముత్తెన్న. తాళ్ల అరవింద్. నారాయణ. కట్కం శ్రీనివాస్ లను ఉత్సవ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామని కాలనీ అభివృద్ధి కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితిని. కమిటీ వారు కాలనీ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని. కాలనీ కమిటీ ఉన్నా. ఉత్సాహంగా పనిచేసే వారిని గుర్తించి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని. ఎంత పెద్ద వినాయకుని ప్రతిష్టించామనడం కాదని..చిన్న వినాయకున్ని ప్రతిష్టించిన ఎంత భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులను నిర్వహించామన్నది ముఖ్యమన్నారు. యోగేశ్వర్ కాలనీ ప్రజలు కలిసికట్టుగా. ఒక కుటుంబం లాగా ఉండి వినాయక చవితి నవరాత్రులను నిర్వహించి. గణపతి నిమజ్జనం చేస్తామన్నారు. ఆలయ కమిటీ భవనం చాలా చిన్నదిగా ఉందని. కమిటీ భవనం మొదటి అంతస్తు భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి నిధులను కొరతామన్నారు. ఇస్తారనే నమ్మకం తమకు ఉందని వారన్నారు.

## పట్టణనాన్ని అభివృద్ధి చేయాలనీ డిప్యూటీ సీఎంకు వినతిపత్రం

బెల్లంపల్లి **(అఖండ భూమి)**







శనివారం రోజు రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో వలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను
బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కలిసి శాలువా తో సన్మానించి పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ టిపిసిసి ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య కౌన్సిలర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు శ్రేయోభిలాషులు,తదితరులు పాల్గొన్నారు...

## పాకలపాడు పంచాయతీలో వికలాంగుల పెన్షన్లు తొలగించారని ఫిర్యాదు

గొలుగొండ అనకాపల్లి జిల్లా **(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం లో గల పాకలపాడు గ్రామపంచాయతీలో వికలాంగుల పెన్షన్లు అక్రమంగా తొలగించారని గొలుగొండ ఎంపీడీవో డేవిడ్ రాజు కు వైసిపి నాయకులు శనివారంఫిర్యాదు చేశారు తక్షణమే పింఛను విషయమై విచారణ చేసి వారికి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ పాకలపాడు వైసిపి నాయకులు పెదబాబులు ఏళ్ల నాయుడు పాల్గొన్నారు

# సింగరేణి పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు హాజరయ్యేలా చూడండి

మణుగూరు,(**అఖండ భూమి**)
పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు హాజరయ్యేలా చూడాలని మెరుగైన విద్యాబోధనకు చర్యలు చేపట్టాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నె బాబూ రావు శనివారం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ మణుగూరు ఏరియా కరస్పాండెంట్ ఎస్ రమేష్ ఏరియా(అదికార ప్రతినిధి)కి వినతిపత్రం అందజేశారు.సామాజిక సేవకులు కర్నె బాబూ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మణుగూరు ఏరియా పీవి కాలనీ సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న హైస్కూల్ లో నిబంధన ప్రకారం తగు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యా బోధన నత్తనడకన కొనసాగుతోందని పాఠశాలలు ప్రారంభించి నాలుగు నెలలు గడచినా పదవ తరగతి విద్యార్థులకు తెలుగు, హిందీ,బయాలజీ మాధ్యమాలకు సంబంధించి ఉపాధ్యాయులు లేరని కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు కాంట్రాక్ట్ గడువు ముగిసిపోవడం మరి7 కొంతమంది ఉపాధ్యాయునిలు ప్రసూతి సెలవులో ఉండటం ఈ సమస్య ఉత్పన్నమైందని తెలిసిందన్నారు. దీంతోపాటు సెక్షన్లు విభజించకుండా 100 మంది విద్యార్థుల్ని ఒకే రూమ్ లో కూర్చోబెట్టడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురి అవుతున్నారన్నారన్నారు, అనారోగ్య సమస్యలు కూడా ఉత్పనమవుతాయని అభిప్రాయపడ్డారు. దయచేసి ఉపాధ్యాయులు



అందరూ విధులకు హాజరయ్యేలా చూడడంతో పాటు సెక్షన్లను విభజించాలని డైనింగ్ హాల్ నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని సింగరేణి పాఠశాలకు ఉన్న పేరు ప్రఖ్యాతులకు భంగం వాటిల్లకుండా విద్యాబోధన క్రమశిక్షణ ఉండేలా చూడాలని ఆయన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధికారులను కోరారు.రమేష్ సానుకూలంగా స్పందించినందుకు బాబురావు ధన్యవాదాలు తెలిపారు .

# మానవత్వాన్ని చాటుకున్న రక్తదాత జాలిగామ సూర్య మోహన్

కామా భూమిరెడ్డి జిల్లా (**అఖండ భూమి**)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న రజిత కు అత్యవసరంగా బి పాజిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త జాలిగామ సూర్య మోహన్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత జాలిగామ సూర్య మోహన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన ప్లేట్ లెట్స్ ను అందజేస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారని,ప్రస్తుత సమాజంలో కుటుంబ సభ్యులే రక్తదానానికి ముందుకు రావడం లేదని, అలాంటిది ఏ సంబంధం లేకపోయినా తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న సూర్య మోహన్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న లు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జమీల్ డాక్టర్ పుట్ట అనిల్ కుమార్,కిరణ్, గంప ప్రసాద్,సలహాదారులు రమణ లు పాల్గొనడం జరిగింది.

# పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు టై,బెల్టులను వితరణ

బూర్గంపహాడ్ (**అఖండ భూమి**)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పద్మావతి మనవరాలైన శ్రీ వర్ష మిహిర జన్మదినోత్సవ వేడుకలు పాఠశాల విద్యార్థుల మధ్య నిర్వహించి పాఠశాల విద్యార్థులను ప్రైవేటు పాఠశాల దీటుగా చూడాలని ఆకాంక్షతో విద్యార్థులందరికీ 17000 రూపాయల విలువైన టై బెల్టులను వితరణ చేశారు.విద్యార్థులందరూ 10వ తరగతి తరువాత చక్కటి స్థాయిలోకి వెళ్లాలని ఎన్నో రకాల ఉపాధి అవకాశాలు చదువుతోనే ఉంటాయని ఎన్ఆర్ఐ అయినా వారి బాబు పృద్వి మేఘమాలలు విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు.అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ,ఎపిపిసి చైర్ పర్సన్ నాగమణి,వారి కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# లెక్చరర్ కు అభినందనలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (**అఖండ భూమి**)






భవానీ సాహిత్య వేధిక సీతారాంపూర్ కరీంనగర్ తెలంగాణ వారు గిడుగు రామమూర్తి జయంతి తెలుగు భాష దినోత్సవం సందర్బంగా అంతర్జాల వేదిక ద్వారా గూగుల్ మీట్ ద్వారా ఆగస్ట్ 29,2024 గురువారం రోజున నిర్వహించిన కవి సమ్మేళనం లో కామారెడ్డి .పురపాలక సంఘం లింగాపూర్ గ్రామానికి చెందిన ఉమాశేషారావు వైద్య కవితా వినిపించినందులకు ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వి.ల్ గాయత్రి కవిని అభినందిస్తూ ప్రశంసా పత్రం అందించారు.

# సెప్టెంబర్ 2న చలో కలెక్టరేట్

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు

సూర్యాపేట,(**అఖండ భూమి**)
పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 2న చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా ఆఫీస్ కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి అధిక ధరలు పెంచడం ద్వారా సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కరోనా అనంతరం దేశంలోనే పేద ప్రజలు, చిరు వ్యాపారస్తులు ఒకవైపు పెరిగిన ధరలతో పాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లేక బాధపడుతుంటే కేంద్ర ప్రభుత్వం మరోవైపు కార్పొరేట్ శక్తుల బ్యాంకుల రుణాలను మాఫీ చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం చెందిందని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు మేనిఫెస్టోలో ఉ




న్న వాటిని అమలు పరచాలని రైతు రుణమాఫీలో ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారికి రుణమాఫీ చేయాలని అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే ప్రతి పల్లెలో సందర్శించి మలేరియా డెంగ్యూ లాంటి రోగాలతో బాధపడుతున్న ప్రజల్ని ఆదుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగపై ఉంది వీటన్నిటిపై సెప్టెంబర్ 2న ధర్నా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బోర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్, రేగటి లింగయ్య, పెంద్ర కృష్ణ, ఎల్ఐసి వెంకటరెడ్డి, గాలి కృష్ణ, కొత్వాల్ సురేందర్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కను పెంచుతున్న వ్యక్తి అరెస్టు

బెల్లంపల్లి (**అఖండ భూమి**)




తాండూరు మండలం బోయపల్లి గ్రామ సమీపంలో జాతీయరహదారి ప్రక్కన ధాబా నిర్వహిస్తున్న భటేశ్వర్ రాయ్, హొటల్ బిజినెస్ బీహార్ ప్రస్తుత నివాసం బోయపల్లీ,తాండూర్ మండలం అనే వ్యక్తి తన ఇంటి పరిసర ప్రాంతాల్లో గంజాయి మొక్కను పెంచుతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీ చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన ఇంటి నివాసం ఉంటున్న పెరటి తోటలో గంజాయి మొక్క పెంచుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో అక్కడి వెళ్లి తనిఖీ చేయగా ఆయన దాబాలో ఒక గంజాయి మొక్క అలాగే
44 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.
అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించి అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.
గంజాయి పండించడం, రవాణా చేయడం,గంజాయి సేవించడం నేరం అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.గంజాయి ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు, పెంచుతున్నట్లు సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు...

# గడువులోగా సి. యమ్.ఆర్. పూర్తి చేయాలి...

**లక్ష్యం పూర్తి చేసిన వారికే వచ్చే ఖరీఫ్ లో ధాన్యం కేటాయింపు.....**

**సి.యమ్.ఆర్. బకాయిలు చెల్లించని యాజమాన్యం పై చర్యలు తప్పవు....**

**జిల్లా కలెక్టర్-తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట,(**అఖండ భూమి**)
గడువులోపు సి. యమ్.ఆర్. లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు . శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ బి. ఎస్. లత తో కలిసి సివిల్ సప్లై అధికారులతో,మిలర్ల యాజమాన్యం తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023 %-% 24 ఖరీఫ్, రబీ సీజన్ లక్ష్యాలను సెప్టెంబర్ 30వ తేదీ కల్లా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో సి. యమ్. ఆర్.చెల్లించని వారిపై అలాగే నిర్లక్ష్యంవహించిన మిల్లర్లపై రెవిన్యూ రికవరీ యాక్ట్ ద్వారా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సి. యమ్. ఆర్.పెండింగ్ బకాయిలపై సివిల్ సప్లయ్ అదికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.మిల్లర్లు అందరు ఎ, బి రిజిస్టర్లు నిర్వహించాలని ప్రత్యేక బృందాల ద్వారా మిల్లులను పర్యవేక్షిస్తున్నట్లు,ఎక్కువ పెండింగ్ ఉన్న మిల్లర్లు మూడు షిఫ్ట్ లలో మిల్లులు నడిపించి సి. యమ్. ఆర్. ఉత్పత్తి చేయాలని,రోజు వారి సి.యమ్. ఆర్. డెలివరి రిపోర్ట్ ని తమకు పంపించాలని అధికారులకు సూచించారు.వచ్చే ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కేటాయింపు పారదర్శకంగా ఉంటుందని సి. యమ్. ఆర్.లక్ష్యం పూర్తి చేసిన మిల్లర్లకే ధాన్యం కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు.



అంతకుముందు అదనపు కలెక్టర్ బి ఎస్ లత మిల్లులలో పెండింగ్ ఉన్న 2023-24 ఖరీఫ్, రబీ సీజనలకి సంబంధించిన సి.యమ్.ఆర్. ని చదివి వినిపించారు. ఈ సమావేశం లో డి.సి.ఎస్.ఓ. డి రాజేశ్వర్, సివిల్ సప్లై కార్పొరేషన్ డి.యం. టి యన్ ఎస్ ప్రసాద్,ఏ.సీ.ఎస్.ఓ. శ్రీనివాస్ రెడ్డి,సివిల్ సప్లై డి. టి. లు రాజశేఖర్, రాంరెడ్డి, నాగలక్ష్మి, విజయశేఖర్,మిలర్ల యాజమాన్యం,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లిల్లీలో ఫ్లవర్స్ డే సెలబ్రేషన్స్..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (**అఖండ భూమి**)




ఆర్మూర్ పట్టణం యోగేశ్వర్ కాలనీలోని లిల్లీపుట్ పాఠశాలలో శనివారం పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థులు ఫ్లవర్స్ డే సెలబ్రేషన్ నిర్వహించారు. చిన్నారులు వివిధ రకాల పువ్వులతో తరగతి గదిని చక్కగా పూలతో అలంకరించారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ పువ్వుల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపాల్ దాసు. ఉపాధ్యాయుని. ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ సింధు శర్మ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి. సింధు శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని సెప్టెంబర్ 1నుండి 07 వరకు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి.సింధు శర్మ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనానికి నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

# పారిశుద్ధ్య సమస్యల కోసం రెండు ట్రాక్టర్లు ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారుడు.

**ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్.**

**ఎంపీ సురేష్ శెట్కర్.**

కామారెడ్డి **(అఖండ భూమి)**





కామారెడ్డి పట్టణంలో పారిశుద్ధ్య సమస్య రాకుండా ఈరోజు రెండు ట్రాక్టర్లను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కార్.పచ్చదనం స్వచ్ఛదనం లో కామారెడ్డి మున్సిపల్ రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉండాలి అని వారు పచ్చదనం స్వచ్ఛతనంలో భాగంగా దోమలు వృద్ధి చెంది ఎలాంటి రోగాలకు గురికాకుండా ఉండాలని వారు ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు బర్ల కాపరి మృతి.

తాడ్వాయి **(అఖండ భూమి)**



తాడ్వాయి మండలం జంపన్న వాగు సమీపంలో,శనివారం సాయంత్రం వేసిన, పిడుగుపాటుకు మహేష్ అనే వ్యక్తి మృతి చెందాడు. నార్లపూర్ గ్రామానికి చెందిన మహేష్( 30) బర్ల కాపరిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో జంపన్న వాగు సమీపంలో బర్లను మేపుతుండగా భారీ వర్షం కురవడంతో చెట్టు దగ్గర వెళ్లి నిల్చున్నాడు. దీంతో ఒక్కసారిగా అతడి పై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు

# కూలిన భారీ వృక్షాన్ని తొలగించిన రెవెన్యూ సిబ్బంది.

ఏటూరునాగారం, **(అఖండ భూమి)**



దొడ్ల గ్రామం లో గల,జంపన్న వాగు వరదలను ,రెవెన్యూ సిబ్బంది, పరిశీలించడానికి శనివారం వెళ్లిన క్రమంలో, షాపల్లి గ్రామం, గ్రామానికి ముందు, భారీ చెట్టు కూలి ఉండడం పరిశీలించిన, తహశీల్దార్ జగదీశ్వర్. సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది ,గ్రామస్తుల సహాయంతో చెట్టును తొలగించడం జరిగింది. వీరి వెంట,మండల గిర్దవార్ కిరణ్ కుమార్, దొడ్ల పంచాయతీ సెక్రటరీ వాసం సతీష్ షాపల్లి మాజి సర్పంచ్ దేవేందర్ తదితరులు ఉన్నారు.

# గణేష్ మండపం ఏర్పాటు చేయాలంటే ఇవి తప్పనిసరి పాటించాలి- దేవునిపల్లి ఎస్సై

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

గణేష్ మండపం ఏర్పాటు చేయాలంటే ఇవి తప్పనిసరిగా పాటించాలని దేవునిపల్లి ఎస్సై రాజు శనివారం ఒక ప్రకటనలో కోరారు.కామారెడ్డి మండలంలోని గ్రామాలలో మున్సిపల్ పరిధిలో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని. శనివారం నుండి సెప్టెంబర్ 6 వరకు %https://policeportal.tspolice.gov.in/index.htm% ఈ వెబ్ సైట్లో అప్లై చేసుకోవాలని,బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం.నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించరాదని.పూర్తి వివరాల కోసం పోలీస్ స్టేషన్ వద్ద నుండి సమాచారం తెలుసుకోవాలన్నారు.గణేశుడిని ప్రతిష్టించేవారు పాటించాల్సిన నిబంధనలు,పోలీస్ పర్మిషన్ తప్పనిసరని. విద్యుత్ కనెక్షన్ కోసం డిడి అవసరమని. విద్యుత్ అధికారుల అనుమతి రేపటి నుంచి తప్పనిసరని.మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దని, కనీసం టూ వీలర్ వెళ్లేందుకైనా దారి ఇవ్వాలి. డీజే లకు అనుమతి లేదని,రాత్రి 10 దాటిన తర్వాత మైక్లు ఆఫ్ చేయాలని.సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలన్నారు.ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని, పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలని.ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని.వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని.శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ప్రకటనలో సూచించారు.

# హైడ్రాకు అడ్డుపడితే జనం చీత్కరించుకుంటారు : మంత్రి సీతక్క .

ములుగు నియోజకవర్గం **(అఖండ భూమి)**



"చెరువులే మన భాగ్యవనరులు" అని పత్రికల్లో మంత్రిగా వ్యాసాలు రాసిన హరీష్ రావు హైదరాబాద్ లో చెరువుల పరిరక్షణ కోసం ఆవిర్భవించిన హైడ్రా ను ఆడిపోసుకోవడం విడ్డూరంగా ఉంది. నాడు చెరువుల పరిరక్షణపై సుభాషితాలు పలికి..ఇప్పుడు విమర్శలు చేయడం మీకే చెల్లింది అని మంత్రి సీతక్క అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ "గంగాళంలా ఉండే చెరువులు తాంబాళంలా మారినయి.వాటిని తిరిగి గంగాళంగా మార్చుతాం" అన్న నాటి మీ మాటలను గుర్తు4 మౌనం వహించారు. మీ హయంలో హైదరాబాద్ చెరువులు సర్వనాశనం అయ్యాయన్న వాస్తవం అందరికి తెలుసు. మిషన్ కాకతీయ పేరుతో హడావుడి చేసిన మీరు హైదరాబాద్ లో ఒక్క చెరువును కూడా కాపాడ లేదు. వాటి సర్వేను పూర్తి చేయకుండా, వాటి హద్దులు గుర్తించకుండా కుట్రపూరితంగా వ్యవహరించిన మీ తీరును రాజ్యంగ బద్ద సంస్థ కాగ్ 2020 లోనే తప్పుబట్టింది. హైదరాబాద్ సమశితోష్ణస్థితిని కాపాడే చెరువులను బతికించుకోకపోతే..ఉక్కపోత, వేడి, వరదలే హైదరాబాద్ కు శాపంగా మారే ప్రమాదం ఉంది. ప్రకృతి ఆస్థులు, ప్రభుత్వ ఆస్థులు మిగిలితేనే హైదరాబాద్ కు భవిష్యత్తు. ఆ సదుద్దేశంతో మా ప్రభుత్వం హైడ్రాను ప్రారంభిస్తే...ఆదిలోనే మీరు అడ్డుకునే ప్రయత్నం చేయడం హైదరాబాద్ ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలకు పూర్తిగా విఘాతం కలిగించే అంశం. అందుకే చెరువులను చెరబట్టిన పెద్దలను కాపాడే మీ ప్రయత్నాలను మానుకుని హైదరాబాద్ లో చెరువుల పరిరక్షణకు నడుంబిగించిన ప్రజా ప్రభుత్వానికి సహకరించాలి. హైడ్రాను సమర్ధించాలి. లేకపోతే హైదరాబాద్ ప్రజల చీత్కారాలకు గురి కాక తప్పదని తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదును విజయవంతం చెయ్యాలి : మంత్రి సీతక్క .



ఏటూరునాగారం, **(అఖండ భూమి)**

పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి, ధనసరి సీతక్క, ఆదేశాలమేరకు, మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్ ,ఆధ్వర్యంలో శనివారం, సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్ , ముఖ్యఅతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బానోత్ రవిచందర్ , మాట్లాడుతూ ఈ నెల ఆగస్టు 14 తారీకు నుండి మొదలైన యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా జక్కిడి శివచరణ్ రెడ్డి ,సంపూర్ణ మద్దత్తు మన ములుగు జిల్లా నుండి తెలపడం జరిగిందని అదేవిధంగా స్టేట్ జనరల్ సెక్రటరీ గా కష్టన్ని నమ్ముకున్న వ్యక్తి యువత కి దిశ నిర్దేశం చేస్తు ముందుకు అడిగేసిన మన అశ్విన్ రాథోడ్ కి ఏటూరునాగారం మండల వ్యాప్తంగా మద్దతూ తెలపాలని కోరడమైనది,.స్టేట్ ప్రెసిడెంట్ గా జక్కిడి శివచరణ్ గారికి ఐ వై సి యాప్ ద్వారా 1 వ నెంబర్.

స్టేట్ జనరల్ సెక్రటరీ గా అశ్విన్ రాథోడ్ కి 50 వ నెంబర్.

ములుగు జిల్లా అధ్యక్షులు గా ఇస్సార్ ఖాన్ కి 2 వ నెంబర్.

ములుగు నియోజకవర్గ అధ్యక్షులు గా మారం సుమన్ రెడ్డి కి ,2 వ గల నెంబర్ లకు మద్దత్తు తెలపగలరు. కావున ఏటూరునాగారం మండలంలోని అందరూ సీనియర్ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు సహకరించి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు వున్నా యువతీ యువకులు యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు చేసుకొని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని పిలుపునిచ్చారు.

# ప్లేట్లెట్స్ దానం చేసిన రమేష్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**




కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరం తో చికిత్స పొందుతున్న సాయి అనే పేషంట్ కు ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం కావడం తో పేషంట్ కుటుంబ సభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ కాల్ తో స్పందించిన లింగాపూర్ వాసి రమేష్ రెడ్డి ఒక ప్రాణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో వెంటనే వచ్చి శనివారం ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ రమేష్ రెడ్డి కి ఎప్పుడు ఫోన్ చేసిన వెంటనే వచ్చి అతను రక్తదానం చేస్తూ వారి గ్రామస్తులతో రక్తదానం చేయిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇలాగే యువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని తెలుపారు.ఈ సందర్భంగా ఫోన్ చేయగానే వచ్చి ప్లేట్లెట్స్ దానం చేసిన రమేష్ రెడ్డి కి జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు, కే బి ఎస్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని కేసీఆర్ ని డెకాయిట్ లా పోల్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటల పై తీవ్రంగా మండిపడ్డ మాజీమంత్రి జగదీష్ రెడ్డి




సూర్యాపేట, **(అఖండ భూమి)**

ఉత్తమ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగలు మీరే డెకాయిట్లు

రేవంత్ ని అనాల్సిన మాటలు ఉత్తమ్ మాపై వాడుతున్నారు

రేవంత్ ని అనడం చేతగాక కేసీఆర్ పై ఏడుస్తున్నారు

రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన మీరా డెకాయిట్లు పదేళ్ళు ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన కేసీఆరా ...

ఉత్తమ్ బాష మార్చుకోవాలి

ఎప్పుడు ఇలాంటి మాటలు కేసీఆర్ మమ్మల్ని మాట్లాడనీయలేదు

నీకంటే వెనక వచ్చిన వాడు సీఎం పదవి గుంజుకుంటే చేతగాని దద్దమ్మ ఉత్తమ్

రాష్ట్రంలోనే డెకాయిట్ల పరిపాలన సాగితుంది

రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ నాయకుల కమీషన్లు , దోపిడీ గురించి ప్రజలు చెబుతారు

ఏళ్లుగా కట్టిన ప్రాజెక్టుల నుండి నీటిని అందించడం చేతగాక అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు

నీళ్ళ కోసం , విద్యుత్ కోసం ధర్నాలు జరుగుతున్నాయి ముందు వాటి ఊరించి మాట్లాడాలి

అడ్డగోలుగా మాట్లాడితే నిన్న రేవంత్ కి పడ్డ చివాట్లు ఉత్తమ్ కి తప్పవు

తిట్ల దండకం మాట్లాడితే చివాట్లు తప్ప ఉత్తమ్ సీఎం కాలేరు

సాగునీటి ధర్నాలు ఇలానే కొనసాగితే యాసంగి నాటికి ప్రజల్లో తిరగలేరు

ప్రజా ధనంతో హెలికాప్టర్లలో తిరుగుతూ ఉత్తమ్ సొల్లు మాట్లాడుతున్నారు

సాగు నీరు అందించలేక ఇరిగేషన్ మంత్రిగా ఉత్తమ్ విఫలం అయ్యాడు

చేతకాకపోతే మంత్రి పదవి పై ఉత్తమ్ పునరాలోచన చేయాలి

కాళేశ్వరం నీటిని అందించకపోతే కాంగ్రెస్ నాయకులకు రైతులతో దెబ్బలు తప్పవు

రైతాంగ సమస్యల పై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి

ఆదుకోవాలని రైతుల నుండి విజ్ఞప్తులు వస్తున్నాయి

త్వరలోనే రైతాంగ సమస్యల పై కేసీఆర్ కార్యాచరణ

ప్రభుత్వం మెడలు వంచి రైతులను ఆదుకుంటాం

త్వరలోనే కేసీఆర్ కార్యాచరణ వివరాలు వెల్లడిస్తాం

# ఓటర్ జాబితా పకడ్బందీగా తయారు చేయాలి

**పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



గ్రామ పంచాయతీల ఓటర్ లిస్ట్ ను పంచాయతీ కార్యదర్శులు బి ఎ ఓ లు పకడ్బందీగా తయారు చేయాలి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం దోమకొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రక్రియ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అదే విధంగా మండలంలో జరుగుతున్న ఎల్ ఆర్ ఎస్ సర్వే ను పరిశీలించాడు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు రమేష్ , అంజయ్య , స్నేహ , సౌందర్య , వసంత , పద్మ బి ఎల్ ఓ లు పాల్గొన్నారు